


# విరుచుకు పడిన కెరటం

నిఖిలేశ్వర్

భగ్గున మండిపోతున్నట్టున్న ఎర్రని రంగులో మంచి వెచ్చల రక్తాన్ని పులుముకొన్న పోలీస్ స్టేషన్ వెయ్యి వాట్స్ బల్బు వెలుగులో మండిపోతున్న గోడలు. లోపల వెలుపల ఎటు చూసినా గోడలనిండా ఎర్రని రంగు.

పోలీస్ స్టేషన్ లోపల దూరంగా మూల ఒక గది.

గది లోపల రమేష్ కాళ్ళు చేతులను విరిచి కట్టివేశారు ఎదురుగా కుర్చీలో డి. యస్. పి. కూచున్నాడు. కుర్చీలనే నమ్ముకున్న రాజకీయవేత్తల దేశంలో ఒక పోలీసు అధికారిగా కుర్చీ ప్రాణాన్ని తోడేస్తూ బరువుగా – నిండుగా!

డి. యస్. పి "చెప్పరా రాస్కెల్! మహా విప్లవకారుడిలా ఊరిమీద పడ్డావా? ఇంకెవ్వడెవడు వున్నాడు మీ దళంలో?"

రమేష్– "నాకేం తెలవదు!"

"ఏం తెలవదు? ప్రాణాలు తోడేస్తాం చెప్పు!" రమేష్ బాధగా మూలుగుతూ– "నిజంగ నాకేం తెలవదు." డి యస్ పి.– 'మర్యా ఇలా చెప్పవ్! జాన్సన్ నీ పని కానియ్!'

జాన్సన్‌కు పోలీసు డిపార్టుమెంటులో 'టార్చరింగ్–మాస్టర్' అని పేరు. బ్రాందీ పట్టించిన జంతువు. కీ ఇచ్చి వదలివేయబడ్డ మర మనిషి

రమేష్ మోకాళ్లపై గాయాలు-రక్తం కారిపోతోంది.

రమేష్ కాలివేళ్లు చిట్లిపోయాయి నెత్తురు చిమ్ముతూ ... మొగం నెత్తురు గంట్లతో వాచిపోయింది.

రమేష్ నరాలు జివ్వున లాగుతూ మెలిపెడుతున్నాయి...శరీరం సాంతం పచ్చి పుండులా నమిలి వేస్తోంది.

అంత శారీరకమైన బాధలో కూడా రమేష్ కోపం పరవళ్లు తొక్కుతోంది – "దళారీ పాలకుల కింద అల్లుళ్లలాగ మేస్తున్న అధికారుల బంట్లు. అధికారం ఎవడిదైతే వాళ్ల కాళ్ళు నాకే కుక్కలు– రన్నింగ్ డాగ్స్!"

రమేష్ నోట్లోంచి ఒక్క రహస్యం బయటపడలేదు. ఎదురుగా అసంతృప్తితో డి. యస్. పి చెమటలు కక్కుతున్నాడు. –

"వొరేయ్ మీరంతా బుద్ధిగా చదువుకొని ఏదో ఉద్యోగం చేసుకోక– కుట్రపన్నుతున్నారా! హింసకుదిగి అసంతృప్తిగా వున్న జనాన్ని రెచ్చగొడుతున్నారా లంజకొడుకుల్లారా! ఈ దేశంలో విప్లవం వస్తుందా? మీలాంటి వాళ్ళు ఎంత మంది చస్తే వస్తుందిరా విప్లవం? మీకొక రహస్య పార్టీ – కుట్రలు – ఖతం కార్యక్రమం ... ఎందుకురా ఇదంతా ... బుద్ధిగా చెప్పు– రహస్యాలన్ని చెప్పెయ్ – బాగుపడతావు – ఉద్యోగం ఇప్పిస్తా – కేసులన్నీ కొట్టేయిస్తా!"

డి. యస్. పి కోపాన్ని – ఆశల్ని రమేష్ పట్టించుకునే స్థితిలో లేడు లోపల జీర్ణించుక పోయిన యాధార్థ్యం మండతోంది – "దాచుకొన్నా దాగని రహస్యం ఏముందని? కోట్లాది మంది పేలికల్లా వేలాడుతున్న దేశంలో రోజూ కాగితాల్లా ఎగిరి రాలిపోతున్న ఖండంలో బాధకు అర్థం ఏనాడో మరచి పోయిన ఈ భూభాగం మీద జనశేషం ... తమ ఉనికి కోసం కుట్ర పన్నుతున్నారు రోజూ బహిరంగంగానే రాజద్రోహానికి తలపడుతున్నారు. ప్రతి ఒకడు రహస్యంగా బతుకుతున్నాడు. నాజుగ్గా – చలాకీగా పేదల బ్రతుకుల్ని నంజుకుని తింటున్న దళారీ యజమానుల దేశంలో కొనసాగిపోతుంది కుట్ర. ఆ కుట్రను బద్దలు చేయాలనే పేద జనానికి ఎక్కడిది

దేహపుష్టికి ఆరోగ్యానికి
పండిత డి. గోపాలాచార్యుల వారి
**జీవామృతం**
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
**ఆయుర్వేదాశ్రమం**
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17.

ఇంకా పొడుగు ఎదగండి
2"—8"

మాతో శాస్త్ర పద్ధతులతో వ్యాయామములతో ఎక్కువ పొడుగు కండి. ఆరోగ్యవంతులు కండి. స్త్రీ, పురుషులకు ఎల్ల రకు అమవైనది. మీ వంట కొన్ను, లేక పుస్తకం మరొకటి ఏంటమ్రాత్రం లేదు. వివరములు హిందీలోగాని, తెలుగులోగాని ఉచితం.
**TOTAL HEALTH (P.M.)**
**KINGSWAY DELHI 110009.**

దీర్ఘ వ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యం!

హస్త ప్రయోగం, అంగము చిన్నదై అనసర కాలమందు అసంతృప్తి, శుక్ల నష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు, పోస్టు ద్వారా కూడా వైద్యం చేయబడును.
పరిబీజము (బుడ్డ), మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండ. రండి
డా|| దేవర, ఫోన్ 551, మార్వాడి గుడి వద్ద, తెనాలి.
బ్రాంచి : 26, నార్త్ బోగ్ రోడ్, మద్రాసు-17.

**WHEN NATURE FAILS**
New మరింత ఎత్తు, పొడుగు కాగలరు
Super (2 నుండి 8 అం. వరకు పూర్తి)
Height (For Super Heightness)
మా గారెపొడుగు పెరగడానికు ప్రపంచ ప్రఖ్యాతి పొందిన మా స్పెషల్ టాబ్లెట్స్ HYTEX దొరదని వాడండి. నమ్మోదగినంది. స్త్రీలు, పురుషులు కూడా వుపయోగించవచ్చు. HYTEX is a great name and meant for popular people.
1 Phail (20 T A B S.) Rs. 7.50 advance By M.O 3 Phails (60 Tabs) Rs. 15/- money order by advance.
**M/S. VICTORIA COMMERCIAL CO.**
**Beat No. 1, Ambala Cantt-133001 (N.I.**
Correspond in English (AMW/2/79)


# విరుచుకుపడిన కెరటం

రహస్యం? ఎదురు తిరిగే ప్రతి మనిషి ఈ కిరాయి ప్రభువులకు రహస్యమే!''

రమేష్ భావాల్లో మార్పులేదు. ఆలోచనల పరంపర తలను దిమ్మెక్కించింది.

## 2

ఈ సమాజాన్ని ఏ విధంగానైనా మార్చాలనే తపన రమేష్‌ను ఉద్యమంలోకి నడిపించింది. కాలేజీ నుంచి బయటికి వచ్చి రోడ్డుమీది ఖాళీ జీవితాలని కళ్లారా చూసాడు. ఈ వ్యవస్థలో వీళ్లు ఇలాగే బతుకవలసిందేనా? ఫుట్‌పాత్‌ల పైన— చెట్లకింద నమసిపోవలసిందేనా? రాజకీయ పరిష్కారం కావాలి— దీనికి యువకులే నడుం కట్టాలి.

కొందరికి త్యాగం తప్పదనే ఆదర్శంతో దళంలో కలిసిపోయాడు. అసలు ప్రజలను వాళ్ల సమస్యల పరంగా సమాయత్తం చేయకపోతే తమ త్యాగం నిరర్థకమవుతుందనే అంశాన్ని ఆ వేడిలో గ్రహించలేకపోయాడు. అందువల్లనే రమేష్ తన కామ్రేడ్స్‌తో ఒకనాడు గుళ్లపల్లి గ్రామంలోకి ప్రవేశించాడు. అక్కడ పెద్ద భూస్వామి రంగయ్య ఇంటిమీద దాడిచేసి ఆ భూస్వామినే ఖతం చేయాలనుకున్నారు. ఈ దాడి గురించి రంగయ్యకు ముందే రహస్యం తెలిసిపోయింది.

రమేష్ దళం గ్రామంలోకి ప్రవేశించింది చీకట్లో. అంతకు ముందే దొంగలు రాబోతున్నారనే ప్రచారం జరిగింది. దళం గురించి సానుభూతి వున్న రైతుల సంఖ్య అల్పం! చీకట్లో ఆదుర్దాకొద్దీ తొందర్లో దళం సభ్యులు గతుకుల్లోపడి కాళ్లకు దెబ్బలు తగిలించుకున్నారు ఈలోగ రంగయ్య మనుషులు మాటుగాచి పట్టుకున్నారు. దొంగలకింద జమకట్టి— కొట్టి పోలీసులకు అప్పగించారు

## 3

జాన్సన్ రమేష్ మొగంపై నీళ్లు కొట్టాడు— కళ్లు తెరచి చూస్తున్న రమేష్‌ను ఉద్దేశించి డి. యస్. పి.— "ఈ నగ్జలైట్ నాకొడుకులు ప్రాణం పోతున్నా రహస్యాలు చెప్పరు" అంటూ దగ్గరగా వచ్చి, రమేష్ వెంట్రుకలని పట్టి ముఖాన్ని పైకి లేపి— "చచ్చి ఏం సాధిస్తావురా... బాస్టర్డ్!" అని ముఖం మీద బలంగా గుద్దాడు.

రమేష్ మూలుగుతూనే పగిలిన పెదాలు రక్తం చిమ్మగా— వెంట్రుకల్లోంచి కారుతున్న నీళ్ల తోట్లోని రక్తాన్ని కలిపి కసిగా డి. యస్. పి. ముఖం పైకి ఉమ్మాడు.

డి. యస్. పి. కోపంతో తోడేలులా గంతేసి రమేష్ కడుపులో బలంగా తన్నాడు. రమేష్ తల్లడిల్లాడు— ఆరిపోతున్న దీపంలా భగ్గుమన్నాడు. శక్తినంతా పుంజుకొని అరిచాడు— "విప్లవం వర్ధిల్లాలి!"

మూతలు పడుతున్న రమేష్ కనురెప్పల కింద దృశ్యాలు... కదలిపోతున్న జన సముద్రంలో తానొక దీపంలా ... ఆరిపోతున్న దీపాన్ని జనం అంతగా గమనించడంలేదు... దీపం వెలుగంతా కెరటంలా పైకెగసింది. తాను కెరటంలా దోపిడి తీరాన్ని తన్ని విరిగి చెల్లాచెదరై జనసముద్రపు ఘోషలో కలిసిపోతున్నాడు. లెక్కలేనన్ని అలలు .. రోజువారి కనీసావసరాల సమస్యలకు కొట్టుకుంటున్న అలలు. ఆ అలల్లోంచి అల్లూరి— భగత్‌సింగ్‌ల నుంచి ఈనాటి దాకా ఉవ్వెత్తున లేచిన కెరటాలు. రాజ్యాధికారమనే గోడ్డను కాస్సేపు చిందర వందర చేసి— ఉక్కిరి బిక్కిరి చేసి కూలిపోయాయి.

జన సముద్రంలోని సామాన్యుల అలలు. రైతులు— కార్మికుల పోరాటపు అలలు వెనకాలే బలాన్ని ఇవ్వలేదు. అయినా అలలన్నీ కెరటం సాహసానికి ఉత్తేజం పొంది వెనకాలే వస్తాయని పైకెగసింది... కెరటం ఆవేశం కొద్దీ మొండిగా త్యాగబలంతో అలల బలాన్ని చూసుకోకుండా విరుచుకుపడింది.

బలై విప్లవ అమరత్వాన్ని పొందింది.

జనసముద్రంలో అలలు అల్లకల్లోలంగా కదులుతూనే వున్నాయి.

జనసముద్రంలో శక్తిని పుంజుకుంటున్న అలలు ...అలలతో బాటు లేస్తున్న కెరటాలు.

రమేష్ కళ్లు మూత పడుతున్నాయి— ప్రజలతో సన్నిహిత సంబంధం కుదుర్చుకోలేక పోయినందుకు బాధ! తన త్యాగం ఇలా వృధా కావలసిందేనా అనే ఆవేదన— శరీరంలోని గాయాలు భరించే శక్తిని అంతిమ దశకు నెట్టింది.

మరుసటిరోజు పత్రికల్లో వార్త—

"ఎదురు కాల్పుల్లో విప్లవకారుడు రమేష్ మరణం."